19వ వసంతంలోకి


# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 19 మార్చి 2025 పేజీలు : 8

### ఎస్ సి వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల

## సిఎంకు కృతజ్ఞతలు : ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 18 :** 59 ఎస్సీ కులాలను 3 గ్రూపు లుగా వర్గీకరిస్తూ రాష్ట్ర ప్రభు త్వం మంగళవారం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదిం ప చేసిన సంధర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వ కంగా కలిసి కృతజ్ఞతలు తెలిపా రు. అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన సుదీర్గంగా సాగించి న ఉద్యమం గురించి,ఎబిసిడి వర్గీకరణ సాధించుకున్న తీరు గురుంచి ప్రభుత్వ విప్ అడ్లూరి క్లుప్తంగావివరించిబిల్లుఆమోదం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

### కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి

## నిధులు కేటాయించాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 18 :** కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా మంగళవారం జీరో అవర్ లో కోరుట్ల నియోజకవర్గ పలు సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతుందని, కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల మెట్ పల్లి రెండు మున్సిపాలిటీ లు ఉన్నాయని,గత ప్రభుత్వంలో కేసీఆర్,కేటీఆర్ లు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారని గుర్తు చేశారు. పలుమార్లు నిధులు విడుదల చేయాలని కోరిన ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు విడుదల చేయలేదన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉందని, ఆర్థిక మంత్రి భట్టీ విక్రమార్క చొరవ తీసుకొని ఆ నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు. మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ శిథిలావస్థకు వచ్చి పెచ్చులు ఉడుతుందని, వైద్య శాఖ మంత్రికి పలుమార్లు విన్నవించానని, వారు కూడా సంతకం చేశారు కానీ నిధులు మంజూరు కావడం లేదన్నారు.నిత్యం పేద ప్రజలు వైద్యం కొరకు వచ్చే ప్రభుత్వ హాస్పిటల్ ఆధునీకరించడానికి నిధులు మంజూరు చేయగలరని అసెంబ్లీ లో ఎమ్మెల్యే కోరారు. మల్లాపూర్ మండలం మోగిలిపేట గ్రామంలో సుమారు 350 మందికి రుణమాఫీ కాలేదని, కానీ డిప్యూటీ సిఎం మొన్న అసెంబ్లీ లో రుణమాఫీ సంపూర్ణ్ణంగా చేశామని చెప్పారని, రుణమాఫీ కానీ ఆ గ్రామ రైతులు కలెక్టర్ కు ప్రజావాణి లో మాకు రుణమాఫీ కాలేదని వినతి పత్రం ఇవ్వడానికి వెళితే వాళ్ళని అరెస్ట్ చేశారన్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వం తమ సమస్యలు చెప్పుకునే వారికి ముందస్తు అరెస్టులు చేస్తుందన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందరికి రుణమాఫీ అయ్యిందని అంటున్నారని, ప్రభుత్వం ఒకసారి రుణమాఫీ పై క్రాస్ చెక్ చేసుకొని అందరికి రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి.కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలో రేగుంట మాటు - 2లో

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**





**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 18 :** ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒపీ సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారని ఆరా తీశారు. ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే వైద్య పరీక్ష లను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆవరణలో ఉన్న పాత భవనాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో శు భ్రపరచాలని ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసుధన్, తహసీల్దార్ వరందన్, ఎంపీడీవో రామ్ రెడ్డి, వైద్యాధికారి,ఆస్పత్రి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18:** విద్యుత్ ప్రమాదాల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ వారి శ్రేయస్సు గురించి పాటుపడుతున్నామని జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ అన్నారు. మంగళవారం విద్యుత్ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతా పట్ల అత్యంత జాగ్రత్త గా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ వారికి భద్రత పరికరాలు అందచేస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులందరూ నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు సెక్షన్ ఇంఛార్జి ప్రతిరోజూ 15 నిమిషాలు పనికి ముందు భద్రతా చర్యల గురించి సిబ్బందితో చర్చించాలని, అనుమతి కలిగిన అధికారి తగిన జాగ్రత్తతో మాత్రమే లైన్ క్లియర్ ఇవ్వాలి, ఫోన్ ద్వారా లైన్ క్లియర్లను ఇవ్వడాన్ని నివారించాలన్నారు. విధుల్లో ఉన్న ఎస్-ఎల్ఐ, ఎల్ఐ లు బ్రేక్ డౌన్ వర్క్ లొకేషన్ వద్ద ఉండాలి మరియు లైన్ డిశ్చార్జ్ చేయబడిందని పనిని నిర్వహిం చడానికి సురక్షితంగా ఉండేలా చూసుకో వాలన్నారు.ఫీల్డ్ సిబ్బందికి అన్ని భద్రతా పరికరాలను అందుబాటులో ఉంచా లని, తప్పనిసరిగా వినియోగించేటట్లు చేయాలి.డివిజనల్ ఇంజనీర్, టెక్నికల్, సర్కిల్ ఆఫీస్ నోడల్ సేఫ్టీ ఆఫీసర్లు సిబ్బంది భద్రతా నిబంధనలకు లోబడి పనిచేస్తున్నారో లేదో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ లో తాజా ప్రమాణాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్ , సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ -2లో

## పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి నిధులు ఇవ్వాలి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 18 :** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామ రైతుల ఆందోళ నకు కారణమైన కాలువ సమస్యను వెం టనే తీర్చాలని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళ వారంనాటి సభలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. పంట పొలాలు ఎండిపోకుండా కాలువ నిర్మాణం చేపట్టి నీరందించాలని పెద్దలింగాపూర్ రైతులు ఆందోళనలు చేపట్టారని, వారి సమస్యకు శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కాలువ సమస్యకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ఆరోపించారు. రెండు పర్యాయాలు మానకొండూర్ నుంచి ప్రాతినిధ్యం వహించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్దలింగాపూర్ రైతుల గోడును పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఆడుడు, పాడుడు, ఎగురుడు, దునుకుడు, తిరుగుడుతోనే కాలం గడిపారే తప్ప దేనికీ పనికి రాలేదని ఆయన వ్యంగ్య విమర్శ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దలింగాపూర్ రైతులు కోరుకుంటున్న కాలువ నిర్మాణానికి అవసరమైన 24 ఎకరాల భూమిని రైతుల నుంచి ఎందుకు సేకరించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కాలువ నిర్మాణం కోసం భూసేకరణ చేయకుండా, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించకుండా ఆ మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు పెద్దలింగాపూర్ గ్రామ ప్రజలు, రైతులను ఉసిగొల్పి వారిచే ధర్నాలు చేయించడం విడ్డూరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాన్ని కప్పిపుచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా చూపించే ప్రయత్నం చేయడం అవమానకరమని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ పెద్దలింగాపూర్ రైతుల కాలవ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పీకర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మానకొండూర్ -2లో

## మోడల్ స్కూల్లో సైబర్ నేరాలపై అవగాహన




**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 18 :** గొల్లపల్లి మండలంలో గల మోడల్ స్కూల్ లో అఫేన్స్ అగైనేస్ట్ ఉమెన్, సైబర్ సెక్యూరిటీ రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగిత్యాల్ డిఎస్పి రఘు చందర్ సూచనలతో ధర్మపురి సిఐ ఏ. రామ్ నర్సింహారెడ్డి గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ లు నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మపురి సిఐ ఏ. రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లలు పట్ల జరుగు నేరాలు, ఈవ్ టీజింగ్, షీ టీం , యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్ , 1930 , రోడ్డు భద్రత, డయల్ 100, కమ్యూనిటీ పోలీసింగ్, గురించి వివరిస్తూ, ఎవరైనా చిన్న పిల్లలు, మహిళలు, వృద్దుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్య తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకర రవి, మోడల్ స్కూల్ సిబ్బంది , పోలీస్ కళాబృందం, షీ టీం సిబ్బంది ,పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

## నరసింహస్వామిని దర్శించుకున్న ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 18 :** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం పక్షాన మేళతాళాలతో స్వాగతం పలుకగా, ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వదించగా,దేవస్థానం కార్యనిర్వ హణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్ లు ఆయనకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది,అర్చకులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానానికి రూ. 1లక్ష విరాళం



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 18 :** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని కామినేని హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.శశిధర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలుకగా వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో జరిగే అన్నదానానికి రూ. 1లక్ష విరాళంగా అందించారు. అనంతరం వారిని శ్రీ స్వామివారి శేషవస్త్రం,ప్రసాదం, చిత్రపటం ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్ పాల్గొన్నారు.

# పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి నిధులు ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి....**
నియోజకవర్గానికి బీఆర్ఎస్ కు చెందిన ఉద్దండ నాయకులు ఒక వైపున హరీష్ రావు (సిద్దిపేట), మరో వైపున కేటీఆర్ (సిరిసిల్ల) ఉన్నప్పటికీ వారి హయాంలో అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆయన మానకొండూర్ కు ఒక హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, హై లెవల్ బ్రిడ్జిల మంజూరులో తమకు చోటు కల్పించాలని ఆయన కోరారు.

**రూ.3.19 కోట్లు మంజూరుకు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ హామీ**

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామ రైతుల సాగునీటి కష్టాలు ఇక తీరనున్నాయి.కాలువ నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సమ్మతించడమే ఇందుకు కారణం. పెద్దలింగాపూర్ గ్రామ రైతుల సాగునీటి సమస్య తీర్చడానికి వెంటనే కాలువ నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి పెద్దలింగాపూర్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాలువ నిర్మాణ ఆవశ్యకతతోపాటు గత ప్రభుత్వంలో చర్యల లేమిని మంత్రికి వివరించారు. సమస్యలు ఆసాంతం విన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పెద్దలింగాపూర్ లో సాగునీటి కాలవ నిర్మాణానికి భూమి కేటాయింపుతోపాటు కాలువ నిర్మాణం పూర్తి కోసం రూ.3.19 కోట్ల రూపాయలు మంజూరు ఆమోదం తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

### కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి
# నిధులు కేటాయించాలి

**మొదటి పేజీ తరువాయి....**కాలువ సుమారు 2000 ఎకరాలకు సాగు నీరు అందిస్తుందని, ఆ కాలువలో సహజంగా ఏర్పడిన చిన్న చిన్న అడ్డంకులను సుమారు 2 కోట్ల నిధులు కేటాయించి మరమ్మతులు చేసినట్లయితే రేగుంట,వెంపల్లి గ్రామాలకు 2000 ఎకరాలకు సాగు నీరు అందించవచ్చాని, నిధులు మంజూరు చేయాలన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి

**మొదటి పేజీ తరువాయి....** మొదలైనవి అందచేస్తూ , వారికి నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి నుండి సమిష్టి కృషి అవసరమని , సమర్థవంతంగా తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని , నిరంతర శిక్షణ మరియు భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన సంస్థలోని భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**చురకలు విలేఖరిధర్మపురి, మార్చి, 18:** ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ షమీం అక్తామ్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచ తప్పకుండా ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం. 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుంది,అలాగే గత ముప్పై ఏళ్ళ సుదీర్ఘ పోరాటానికి ముగింపు పలికిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మి కుమార్ కు పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్వీట్ల పంపిణీ చేస్తూ హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ధర్మపురి పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి, ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, రామ్దేని మొగిలి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కట్ట భువనేశ్వర్, దాసరి పురుషోత్తం, ఓజ్జల లక్ష్మణ్, గాజు సాగర్ లక్ష్మణ్ శ్రీధర్, బత్తి నరేష్, రంగ అశోక్, జంగిల్ ప్రభాకర్, పెంట మహేందర్, పాల్గొన్నారు

# రాణాలో వేంకటేశ్వరునికి పూజలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

సాక్షాత్తూ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన, కలియుగ దైవమైన ఏడు కొండల ప్రభువు శ్రీవేంకటేశ్వరుడే స్వయంగా పోలీసు రాణా వెళ్ళడం అరుదైన, అపురూప సంఘటన కాగా, రాష్ట్రంలో వేరెక్కడాలేని, మరెచ్చటనూ కనరాని విధంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీనారసింహ, శ్రీవేంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, దక్షిణ దిగ్యాత్రలో భాగంగా స్థానిక పోలీసు స్టేష నుకు వేంకటపతి వెళ్ళి విశేష పూజలందుకోవడం ధర్మపురి క్షేత్రానికి మాత్రమే పరిమితమైన ప్రత్యేకత. ఈకార్యక్రమంలో భాగంగా మంగళ వారం సాయంత్రం దేవస్థానంలో దక్షిణ, ఉత్తర దిగ్యాత్ర పూజలు నిర్వహించిన అనంతరం, మున్సిపాలిటీ, కూరగాయల మార్కెట్, ఆర్టీసీ బస్టేషన్, చైతన్య భారతి ప్రధాన రహదారిమీదుగా, బాజాభజంత్రీలు, వేదమంత్రాలతో, భక్తులు తోడురాగా స్వామివారిని సాంప్రదాయ రీతిలో ఊరేగించి దక్షిణ దిగ్యాత్ర నిర్వహించారు. ధర్మపురి సిఐ రాం నరసింహ రెడ్డి, ఎస్ ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు కుటుంబాలు స్టేషన్ ఆవరణ లోనికి స్వామివారిని ఆహ్వానించారు. తమవద్దకు అపురూపంగా ఏతెంచిన స్థానిక ఇష్ట దైవాన్ని భక్తులు, పోలీసుల కుటుంబీకులు సాదరంగా, భక్తి శ్రద్దలతో స్వాగతించారు. స్టేషన్ ప్రాంగణాన స్వామి ఉత్సవ మూర్తులను ఆసీనులజేసి, ప్రత్యేక పూజలొనరించారు. దేవస్థాన ఆస్థాన వేద పండితులు రమేశ శర్మ, అర్చక పురోహితులు సంతోష్ శర్మ, ప్రవీణ్ శర్మ, రాజగోపాల్, అర్చకులు శ్రీనివాసా చార్య, వామనాచార్య, మోహన్, తదితరులు పూజాదికాలు గావించారు. వేద పండితులు రమేశ శర్మ, వేదమంత్రాలతో విధివిధాన సాంప్రదాయ పూజాదికాలు గావించారు. ఆ పరిసర ప్రాంత ప్రజలు ఘనంగా పూజించి, వేదమూర్తుల ఆశీస్సుల నందుకున్నారు. పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమాలలో ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు జక్కు రవీందర్, సభ్యులు, దేవస్థానం సిబ్బంది, ఎస్ ఐ శ్రీధర్, ఉమా సాగర్, పోలీసుల కుటుంబాలు, ప్రత్యేక విధినిర్వహణలోగల ఉద్యోగులు పాల్గొన్నారు.

# పదవ పరీక్షల విద్యార్థులకు సరస్వతీ కటాక్షం పెన్నుల పంపిణీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలో పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమౌ తున్న విద్యార్థులకు తెలంగాణ శ్రీనివాస్ సేవాసంస్థఆధ్వర్యం లో సరస్వతి కటాక్షం పెన్నులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తం గా 150 కి పైగా ప్రభుత్వ పాఠశా లల్లో ఒకే రోజు 6 వేల 200వందలకు పైగా పెన్నులను పదవ తర గతి బోర్డు పరీక్షలు రాయబోతున్న విద్యార్థినివిద్యార్థులకు పంపి ణీకి శ్రీకారంచుట్టారు. చిలుకూరు బాలాజీ, బాసర సరస్వతి అమ్మ వారి ఆశీర్వాదంతో వచ్చిన ఈ పెన్నులు సుందరేశ్వరశివాలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ చేత సమకూర్చబడినవి. ఉమ్మడి వెల్గటూర్ మండలంలోసుమారు 5 వందల మంది విద్యార్థులకురెండుపెన్నుల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలవిద్యాధికా రులు బోనగిరి ప్రభాకర్,జి,రామ చంద్రం, ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18 :** శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదం పొందిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ,మంత్రి పొన్నం ప్రభాకర్ లకు జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందడం చరిత్రలో ఒక మైలురాయి అని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్,గిరి నాగభూషణం,మోర హను మండ్లు,కోల శ్రీనివాస్,మాజీ ఏఎంసి ఛైర్మెన్ గన్నె రాజీ రెడ్డి,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్ పల్లి సుధాకర్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, యూత్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీ సమస్యలపై బస్తీబాట

**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 18 :** కోరుట్ల పట్టణం లోని కెసిఆర్ కాలనీ, నక్కలగుట్ట కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై బస్తీ బాట కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు జి.తిరుపతి నాయక్, సీపీఎం కోరుట్ల కమిటీ సభ్యులు పర్యటించారు. ఈ పర్యటనలో ఇక్కడ నివాసముంటున్న నిరుపేద ప్రజలను కలుసుకోని వారి సమస్యలను, ఏదు ర్కొంటున్నా ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ కాలనీలోని 86 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లో 40 డబుల్ బెడ్ రూంలో నివాసం ఉంటున్నారని, మిగతా ఇల్లు ఖాళీ ఉన్నాయని, ఇల్లు ఇక్కడ మురుగునీరు పోవడానికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరంతా ఎక్కడికక్కడ మురుగునీరు నిల్వ ఉండటం వల్ల విపరీతమైన దోమలు పెరిగి నరకయాతన అనుభవిస్తున్నారని, సీసీ రోడ్లు సౌకర్యం లేదని, ప్రజలు మురుకు కూపంలో తీవ్ర ఇబ్బందులు పడుతు జీవిస్తున్నారు. దరకస్తులు పెట్టుకున్న డబుల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేనీ, కుటుంబాలు ఉంటున్న కాలనీలో చాలామందికి రేషన్ కార్డులు లేక, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు రావడం లేదన్నారు. కెసిఆర్ కాలనీ వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని,



ఇప్పటికైన పాల కులు, సంబంధిత అధికారులు దళిత వాడ అనే వివక్షను చూపించకుండా కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసి , సమస్యలను పరిష్కరించాలని సిపియం పార్టీగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మహిపాల్ నాయక్, కోరుట్ల కమిటీ సభ్యులు కుంచం శంకర్ , లింగంపల్లి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి ఉత్తర దక్షిణ దిగ్యాత్ర..

**-ఉసిరిక వాగు వద్ద పూజలు అందుకున్న స్వామివారు**

**-పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లిన స్వామివారు**

**-స్వాగతం పలికిన పోలీస్ కుటుంబాలు**



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 18 :** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్తర మరియు దక్షిణ దిగ్యాత్ర సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. సాయంత్రం వేళా లో శ్రీవెంకటేశ్వర స్వామిని అందంగా అలంకరించిన సేవల పై ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం మేళతాలతో నృత్యాలు చేస్తు ధర్మపురి సిఐ,ఎస్ఐ లు స్వామివారి సేవలు మోస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. స్వామివారి కి పోలీసు కుటుంబాలు మంగళ హారతుల తో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ అందంగా అలంకరించిన వేదిక పై స్వామి వారిని ఆసీనులు చేసి వేద పండితులు బొజ్జ, శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ని స్థానిక ఉసిరిక వాగు వద్దకు తీసుకువెళ్లి ఉత్తర దిగ్యాత్ర లో భాగంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి సంకటల శ్రీనివాస్, జక్కు రవీందర్, సిఐ రాంనసింహారెడ్డి ఎస్ఐలు ఉదయ్ కుమార్,శ్రీధర్ రెడ్డి, సతీష్,ఉమాసాగర్, ఆలయ ధర్మకర్తలు ఎదలాపురం మహేందర్, రాపర్తి సాయి, నేదునూరి శ్రీధర్,స్తంభం కాడి గణేష్,గుడ్ల రవీందర్, బొల్లారపు పోచయ్య పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పని ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి మార్చ్ 18 :** మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి హెల్త్ చెకప్ చేసినారు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుందని తెలిపినారు పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని పారిశుద్ధ్య పని ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, వైద్యులు డాక్టర్ వాణి,యు పి హెచ్ సి,ఎ అశోక్,డి పవన్ కుమార్, బి అనూష, బి శారద, లాస్య,శంకర్,రాజేష్,రవి,రాజమణిపారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.


## తిరిగి చెప్పులు అరిగిన ఒక్క రూపాయి రాలేదు అసెంబ్లీలో ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి మార్చ్ 18 :** కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలకు నిధులు కేటాయించాలని, మెట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి నిధులు విడుదల చేయాలనీ, రుణమాఫీ కాలేదని వినతిపత్రం ఇవ్వడానికి కలెక్టర్ వద్దకు వెళున్న మొగిలిపేట రైతుల అరెస్ట్ ను మరియు మల్లాపూర్ మండలం రేగుంటలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు సంబందించిన సమస్యను పరిష్కరించాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్.

## పెండింగ్ బిల్లులు చెల్లించండి మహాప్రభో

**-ఎంపీపీ ముందు బైటాయించి మాజీ సర్పంచుల నిరసన**



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, మార్చి 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం తాజా మాజీ సర్పంచులు తమహయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో నున్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎంపీపీ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, మహిళాసంఘ భవనాలు, తది తర గ్రామ అభివృద్ధి పనులకు అప్పులు తెచ్చిఖర్చుచేశామని అట్టి అప్పులు తీర్చలేక ఇబ్బంది పడుతున్నామని, పదవీకాలం ముగిసి సంవత్సరం గడిచినప్పటికీ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడం విచారకరమ ని తాజా మాజీ సర్పంచులు వా పోయారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు చెల్లించి తమనుఆదుకో వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోకొత్తపేట,ఎండపల్లి, జగదేవుపేట,శాఖపూర్ తా జా మాజీ సర్పంచులు, కొమ్ము రాంబాబు,జలంధర్ రెడ్డి, రవి, లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# రథోత్సవానికి భారీ ఏర్పాట్లు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ధర్మపురి దేవస్థానంలో నిర్వహిస్తున్న లక్ష్మీ నరసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం బుధ వారం నిర్వహించ నున్నందున అధిక మవుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం, మున్సిపల్, ఇతర సంబంధిత అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.కల్యాణ మహోత్సవ,తెప్పోత్సవ, డోలోత్సవాది కార్యక్రమాలు,ఉత్తర, దక్షిణ దిగ్యాత్రలు విజయవంతంగా పూర్తి చేసుకుని, వేద సదస్యం,భోగమంటపం,సంగీత సభలను ముగించుకున్న శ్రీనృసింహుడు, సకలాభరణ శోభితయై వెలుగొందు చున్న లక్ష్మీదేవితో కూడి, తమ ఏకాంత మందిరాన నిద్రించుచున్న సమయాన, గుర్తు తెలియని వ్యక్తులెవరో దొంగ చాటున ప్రవేశించి మహాలక్ష్మి నగలన్నీ దోచుకుని వెళతారు. తెల్లవారి నిద్రలేచి జరిగిన విషయాన్ని లక్ష్మీదేవి ద్వారా గ్రహించిన నారసింహుడు, కైలాస గిరీశుడైన అభయం కరుడు శంకరుడు, కలియుగ దైవమైన వేంకటేశ్వ రుడు తోడురాగా, రథారూఢులై బయలుదేరి దొంగలను కనుగొని, వారిని బంధించి దిగ్విజయంగా తిరిగి రావడం పురి క్షేత్ర రథోత్సవ ప్రత్యేకత.అనాదిగా ఆచరిస్తున్న సంప్రదాయాచరణలో భాగంగా దేవస్థాన ప్రాంగణాన గల, దివంగత ధర్మపురి దానకర్ణులు దివంగతులైన కోరిడె సదాశివు రాంబాయమ్మ దంపతులు ప్రత్యేకించి తయారు చేయించి దేవస్థానానికి బహూకరించిన లక్ష్మీనర సింహ, శ్రీరామలింగేశ్వర, రాష్ట్ర మాజీ మంత్రి కర్నె వెంకట కేశవుల హయంలో దేవస్థానం తయారు చేయించిన వేంకటేశ్వర స్వాముల రథాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అధిక సంఖ్యలో భక్తులు, యాత్రికులు రథోత్సవంలో భాగ స్వాములు కానున్నందున సౌకర్యాలు, వసతులు కల్పనపై దృష్టి పెట్టి వివిధ శాఖల పక్షాన ఏర్పాట్లను చేశారు. జగిత్యాలతో పాటు ఆసిఫాబాద్, మంచిర్యాల,నిజామాబాద్,ఆర్మూర్, కోరుట్ల, మెట్పల్లి, కామారెడ్డి, భైంసా, వరంగల్,కరీంనగర్ డిపోల నుండి ప్రత్యేక జాతర బస్సులను నడుపుతున్నారు.

**మొక్కులు తీర్చుకున్న భక్తులు...**

**దైవ దర్శనాలకు వేచి ఉన్న భక్తజనం**

ధర్మపరి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా మంగళ వారం నిర్వహించిన శ్రీవేంకటేశ్వర ఉత్తర,దక్షిణ దిగ్యాత్రల సందర్భంగా వంశపారంపర్య ఆచార ఆచరణ నేపథ్యంలో రాష్ట్రం నలు మూలల నుండే కాక,మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తజన దేవస్థానంలో మొక్కులు తీర్చుకున్నారు.పిల్లా పాపలతో గోదావరి నదికి మూటాముల్లెనెత్తిన పెట్టుకు వచ్చిన భక్తులు, మంగళ స్నానాలను ఆచరించి, గోదావరి మాతను అర్పించి, దానధర్మా దులను ఆచరించి, వివిధ ఆలయాలలో దైవదర్శనాలు చేసుకున్నారు. ప్రధానంగా కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వర మందిరంలో చిరకాల వాంఛలు ఈడేర్చాలని ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ముడుపులు చెల్లించుకున్నారు.

**సంప్రదాయ రీతిలో వేద సదస్యం**

దేవస్థానంలోని శేషప్ప కళావేదికపై రాత్రి సాంప్రదాయ రీతిలో వేద సదస్యం నిర్వహించారు.యోగానంద, ఉగ్ర నరసింహ,వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో భాగంగా కల్యాణం, విహారం, ఉత్తర, దక్షిణ దిగ్యాత్ర అనంతరం శేషప్ప కళా వేదికపై ఏటా వేద పండితులచే వేద సదస్సును నిర్వహించడం ఆనవాయితీ. ముందుగా దేవస్థాన ప్రాంగణంలో,వేదికపై భోగ మంటపాది కార్య క్రమాలను జరిపారు. అందులో సుదర్శన, ఆళ్వారులను ఆవాహనం చేసి, శ్రీనృపుని వేంచేపుచేసి, కలశ, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహ వాచనం, బృహస్పతి పూజ, సరస్వతి, అష్టదిక్పాలకుల పూజలు చేశారు. వేదమూర్తు లైన విప్రులు, ఆలయాల అర్చకులచే శ్రీనృసింహునికి దివ్యార్చనలు, ఆరాధనోత్సవాలు నిర్వహించారు. చతుర్వేద సహిత వేద సభను ఏర్పాటు గావించారు.ఋగ్వేదంచే స్వామిని ఆనంద పరిచి, యజుర్వేదముచే లోక కళ్యాణార్థం అభయ హస్తం చూపించి, సామ వేద ముచే సంగీత గాన కళాభివృద్ధి గావించి, అధర్వణ వేదముచే లోకము నందు సుఖ శాంతులు వర్ధిల్లుటకు, ఆయురారోగ్యాదులు కలుగ జేయుటకు చతుర్వేద ములతో, వేదమూర్తులైన విప్రోత్తములు సుస్వర మంత్రోచ్చారణ లచే స్వామిని సేవించారు.క్షేత్ర వేద పండితులు, అర్చకులే కాక, లబ్ధప్రతిష్ఠులైన స్థానిక వేదవిదులు అపురూపంగా ఒకే వేదికపై ఆసన్నులై, వేద సదస్సు నిర్వహించారు. అధ్యాత్మిక ప్రసంగాలు చేశారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శేషప్ప కళా వేదికపై సంగీత రత్న నరహరి శర్మ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. ప్రధానంగా శేషప్ప భక్త మండలి ఆధ్వర్యంలో ఎన్నం బాపురెడ్డి నిర్వహణలో సభ్యులు శేషప్ప విరచిత నరసింహ శతక పద్య గానం చేశారు. ట్రస్టు బోర్డు చైర్మన్ జక్కు రవీందర్, ధర్మ కర్తలు గాయకులను సత్కరించారు.

**మధు బాపు బృందం, గొల్లపెల్లి రాంకిషన్ బృందం, భక్తి సంగీత విభావరి**

చేగొండ పవన్ కుమార్ బృందం శివ తాండవం, మిమిక్రి పితామహ, గుండి ప్రేమ్ కుమార్, ఓజ్జల పుల్లయ్య శాస్త్రి మిమిక్రీలు, తదితర నృత్య ప్రదర్శనలు, ఆకట్టుకున్నాయి. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, కమిటీ చైర్మన్ రవీందర్, సభ్యులు కళాకారులను సన్మానించారు.

# కాంగ్రెస్ ఛారిత్రాత్మక నిర్ణయం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి18 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని టీ బీసీ జేఏసీ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని,బీసీ సంక్షేమ మంత్రి శాసనసభ లో అన్నట్లుగా బీసీ వర్గాలు వెనుక బడిన వర్గాలు కావు..వెన్నెముక వర్గాలేనన్నారు.రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. తమిళనాడు లో రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చినట్లు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను కూడా చేర్చాలని టీ బీసీ జేఏసీ తరపున కేంద్రాన్ని కోరుతున్నాం. పార్లమెంట్ లో ఆమోదం పొంది చట్టసభలు, విద్య,ఉద్యోగ రంగాల్లోని 42 శాతం అవకాశాలు దక్కితే హర్షిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెల్ముల ప్రకాష్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,లీగల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 18 :** చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం గొల్లపల్లి మండలం లోత్తునూరు, వెల్గటూర్ మండలం కుమ్మరపల్లి గ్రామంలో D-64, D-53, డిస్ట్రిబ్యూటరీ లైనింగ్ కెనాలను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కెనాల్ ఆవరణలోని ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, దాని కోసం కావాల్సిన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాలని, ఎన్ఆర్ఈజిఈఎస్ నుంచి కావలసిన నిధులు మంజూరు చేస్తామని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధను, ఇరిగేషన్ ఈఈ ఖాన్ ,తహాశీల్దారు వరందన్, ఎంపీడీవో రామ్‌రెడ్డి, వ్యవసాయ అధికారిని కరుణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడం హర్షనీయం

**-టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 18 :** బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టినందుకు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లుకు న్యాయస్థానాల్లో ఆటంకాలకు అవకాశం ఉన్నందున భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు ద్వారా బిసిలకు స్థానిక సంస్థలు, విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేయడం అభినందనీయమన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమనీ, తెలంగాణ బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి, మార్చ్ 18 :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం కొత్తగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద ఎస్సి, ఎస్టీ, బీసి వర్గాలకు చెందిన యువతకు ఆయా కార్పొరేషన్ ల ద్వారా రుణాలను అందజేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మందికి రుణాలు ఇవ్వడానికి 6వేల కోట్లను మంజూరు చేసింది. ఒక్కరికి గరిష్టంగా 3లక్షలను ఇవ్వనుంది. కోరుట్ల నియోజకవర్గానికి చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకో వాలి. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ లకు ఎటువంటి నిధులు ఇవ్వకుండా వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసింది. దీనివల్ల యువత ఉపాధి అవకాశాలు పొందలేకపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి పూర్వ వైభవం తీసుకరావడానికి కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసంకు శ్రీకారం చుట్టింది. దీనిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృత్ఞతలు తెలుపుకుంటున్నాను.

## అజాగ్రత్తగా వాహనం నడిపిన వ్యక్తికి జైలుశిక్ష, జరిమానా

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18 :** కొడిమ్యాల మండలానికి చెందిన పోతర్ల రవి 15 మే 2019న వేములవాడకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో నల్లగొండ గ్రామ ఆలయం వద్ద వేములవాడకు వెళ్తున్న మ్యాకల అంజయ్య వాహనం వీరి వాహనాన్ని ఢీకొట్టగా పోతర్ల రవి, అతని కుమారుడికి గాయాలయ్యాయి. దీంతో పొతర్ల రవి కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన సెకండ్ అడిషనల్ జెఎఫ్సిఎం వినీల్ కుమార్ నిందితునికి 6 నెలల జైలుశిక్ష, రూ.9వేల జరిమానా, గాయపడిన బాధితులకు రూ.30 వేల నష్టపరిహారం అందించాలని తీర్పు వెలువరించారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18 :** జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి గ్రామానికి చెందిన మతలాపురం రాజం(55) అనే వ్యక్తి అప్పుల బాధతో గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మతలాపురం రాజం తాను చేసిన అప్పులు తీర్చలేక, మానసికంగా బాధపడుతూ మంగళవారం ఉదయం గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృతుని కుమారుడు మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

# ఘనమైన రేయి షబే ఖద్ర్ ఏమిటో మీకు తెలుసా...?

రమజాన్ నెల పరమ పవిత్ర మైనది. అత్యంత శుభప్రదమైనదని మనందరికీ తెలుసు. అయితే ఈ నెల చివరి పది రోజులకు మరో ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే, ఈ నెల చివరి దశకంలో వేయి నెలలకన్నా విలువైన ఒక మహా రాత్రి ఉంది. "ఏతెకాఫ్" అనే ప్రత్యేక ఆరాధన కూడా ఈ చివరి పది రోజుల్లోనే ఆచరిస్తారు. 'ఈ ఘనమైన రాత్రిని' గురించి దైవం అల్ ఖద్ర్ సూరాలో ప్రత్యేకంగా ప్రస్తావించాడు. "మేము దీని (ఖుర్ఆన్) ని ఘనమైన రాత్రియందు అవతరింప జేశాము. ఆ ఘనమైన రాత్రి ఏమిటో మీకు తెలుసా? ఆ ఘనమైన రాత్రి వెయ్యి నెలలకంటే కూడాఎంతో శ్రేష్టమైనది.ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతి ఆజ్ఞను తీసుకుని అవతరిస్తారు.ఆ రాత్రిఅంతా తెల్లవారే వరకు పూర్తిగా శాంతిశ్రేయాలే అవతరిస్తూ ఉంటాయి.(సూరాఅల్ ఖద్ర్)

"పవిత్ర ఖుర్ఆన్ అవతరించిన నెల రమజాన్ నెల. మానవు లందరికీ (ఆ గ్రంథం) మార్గదర్శకం, రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి." (2: 185)

**మరొక చోట ఇలా సెలవీయబడింది:** కనుక ఇక నుండి రమజాన్ నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి.

మానవ జాతికి రుజుమార్గం చూపి, వారి ఇహపర లోక సాఫల్యానికి దిక్సూచిగా నిలిచే మహత్తర మార్గదర్శిని రమజాన్ నెలలో, ప్రత్యే కించి చివరిభాగంలోని 'లైలతుల్ ఖద్ర్'లో అవతరించింది కాబట్టే ఈ రాత్రికి ఇంతటి ప్రాముఖ్యత, విశిష్టత ఏర్పడింది. ఈ ఒక్క రాత్రి చేసే ఆరాధన వెయ్యి నెలలకన్నా ఎక్కువగా చేసిన ఆరాధన లతో సమానమంటే దీని ప్రాశస్త్యాన్ని అర్థం చేసుకోవచ్చు. అందుకే రమజాన్ చివరి రాత్రుల్లో ఆరాధనలు అధికంగా చెయ్యాలి. ఇందులోనే శుభరాత్రి ఉంది. కనుక దాన్ని అన్వేషించాలని ప్రవక్త మహనీయులు ఉపదేశించారు. అయితే ఆ శుభరాత్రి ఫలానా రాత్రి అని స్పష్టంగా నిర్ధారించబడలేదు. రమజాన్ 27వ తేదీ రాత్రి షబె ఖద్ర్ కావడానికి ఎక్కువ అవకాశాలున్నాయని సూత్ర ప్రాయంగా తెలుస్తోంది. దాన్ని ఖచ్చితంగా ఎలా సొంతం చేసుకో వచ్చే ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం స్పష్టంగా వివరించారు. రమజాన్ చివరి పది రోజుల్లోని బేసిరాత్రుల్లో, అంటే, 21, 23, 25, 27, 29 రాత్రుల్లో షబెఖద్ర్ ను అన్వేషించమని ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఉపదేశించారు. ఎవరైతే నిష్కల్మషమైన విశ్వాసంతో, పరలోక ప్రతిఫలాపేక్షతో 'షబెఖద్ర్' గడుపుతారో వారి పూర్వ పాపాలన్నీ మన్నించబడతాయి. మరె వరైతే నిర్లక్ష్యం వహించి ఆ మహా రాత్రిని పోగొట్టుకుంటారో వారికి మించిన దౌర్భాగ్యులు మరెవరూ ఉండరని ప్రవక్తవారి ప్రవచనాల ద్వారా మనకు అర్థమవుతోంది. (ముస్నద్ అహ్మద్ 9వ సంపుటి హ.నెం 2776). కనుక ఈ పవిత్ర నెల చివరి పది రోజుల్లో మామూలు కంటే ఎక్కువగా ఆరాధనలు, సత్కార్యాలు ఆచరించి దైవప్రసన్నత పొందే ప్రయత్నం చెయ్యాలి. ముఖ్యంగా ఖురాన్ తో సంబంధాన్ని పెంచుకోవాలి.

ఎందుకంటే, మానవ మనుగడ కోసం దైవం ఈ ప్రపంచంలో చేసిన ఏర్పాట్లన్నీ ఒక ఎత్తయితే, పవిత్ర ఖురాన్ అవతరణ మరో ఎత్తు. మానవులకు జీవితంలోని అన్ని రంగాల్లో మార్గదర్శకం చేసింది ఖురాన్. సామాజిక, సాంస్కృతిక, కౌటుంబిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, రాజకీయ తదితర సమస్త రంగాల్లో మానవుడు ఎలాంటి జీవన విధానాన్ని అవలంబించాలి, ఎలాంటి వైఖరిని కలిగి ఉండాలో వివరంగా తెలియజేసింది. మానవుడు పుట్టింది మొదలు మరణించేవరకు సంభవించే వివిధ దశల్లో మార్గం చూపింది. ప్రపంచంలో మానవ జీవితం ఎలా ఉండాలి? ఎలా సంపాదించాలి, ఎలా వ్యయ పరచాలి? కుటుంబం, సమాజం, బంధుమిత్రులతో ఎలా మసలుకోవాలి? సమాజంలో ఒక మనిషికి మరో మనిషిపై తారసిల్లే బాధ్యతలేమిటి? హక్కులేమిటి? వ్యాపార లావాదేవీలు, ఉద్యోగ బాధ్యతలు ఎలా నిర్వహించాలి? రాజకీయాలు, పాలనా వ్యవహారాల్లో పాటించవలసిన సూత్రాలేమిటి? కట్టుబడాల్సిన విలువలేమిటి? పరస్పర మానవ సంబంధాలు పటిష్టంగా, అర్థ వంతంగా, సామరస్యపూర్వకంగా మనగలగాలంటే ఏం చేయాలి? ఇత్యాది విషయాలన్నీ పవిత్ర ఖురాన్ చర్చించింది. అందుకని ఈ పవిత్ర నెలలో దీన్ని అధ్యయనం చేయడానికి, అర్థం చేసుకోడానికి, దాని ప్రకారం ఆచరించడానికి, సర్వ సామాన్యం చెయ్యడానికి శక్తివంచనలేని ప్రయత్నం చేయాలి. చివరి బేసిరాత్రుల్లో "షబెఖద్ర్"ను అన్వేషించాలి. వీలున్నవారు "ఏతికాఫ్" పాటించాలి. ఫిత్రాలు కూడా ఈ చివరి రోజుల్లోనే చెల్లించడం శుభప్రదం. ప్రవక్త మహనీయులు "షబెఖద్ర్" కోసం ప్రత్యేకంగా ఉపదేశించిన దుఆ 'అల్లాహుమ్మ ఇన్నక అప్వువ్వున్ తుహిబ్బుల్ అఫ్ వ్ఫఫు అన్నీ' పఠిస్తూ ఉండాలి. అల్లాహ్ మనందరికీ రమజాన్ శుభాలను సమృద్ధిగా పొందే భాగ్యం ప్రసాదించాలని కోరుకుందాం.



**-ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్....**
**అధ్యక్షులు మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

# దర్జాగా ఇందిరమ్మ స్థల కబ్జా

**- లబోదిబోమంటున్న అసలు పట్టాదారులు**
**- ఒక్కో ఫ్లాట్ కు మూడు నుంచి ఐదు లక్షల వసూలు**
**- ముస్తాబాదులో కొంతమంది వ్యక్తుల దందా**
**- రెవెన్యూ అధికారితో కలిసి దొంగ పట్టాలు**
**- రాజకీయ ఒత్తిళ్లతో చర్యలకు వెనుకంజ**



**చురకలు విలేకరి, ముస్తాబాద్, మర్చి 18 :** గతంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పై కొందరు వ్యక్తులు కన్నేశారు. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అక్రమాలకు తెరలేపారు. నకిలీ పట్టాలు సృష్టించి స్థలాలను కబ్జా చేస్తున్నారు. తర్వాత వాటిని ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కొందరు చేస్తున్న నయా దందా. పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఆదుకోవాల్సిన వ్యక్తులే అక్రమాలకు పాల్పడుతుం డడంతో లబ్ధిదారులు ఎదురు తిరుగుతున్నారు.లబ్ధిదారుల స్థలాలను కనీసం నోటీసులు ఇవ్వ కుండా ఇతరులకు ఎలా కట్టబెడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ హయంలో పేదలకు 120 గజాల చొప్పున ఇళ్ల స్థలాలను కేటా యించారు. ఆర్థిక ఇబ్బందుల కారణం గా అక్కడ కొంతమంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోలేదు. కొందరు పునాదులు నిర్మించుకొని వదిలేశారు. తర్వాత బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ నగర్ కాలనీలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల రావడంతో ఇందిరమ్మ స్థలం లో ఇంటి నిర్మాణం ప్రక్రియ నిలిచిపోయింది. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు ఇళ్ల స్థలాలపై కన్నేశారు. ఈ ప్రాంతంలో డిమాండ్ పెరగడంతో అక్రమాలకు తెరదీశారు. ఎలాగైనా కొట్టేయాలని ఉద్దేశంతో నకిలీ పట్టాలు సృష్టించారు.ఒక్కో ఫ్లాట్ రూపాయలు 3 లక్షల నుంచి 5 లక్షల వరకు అమ్ముకుంటున్నారు.కొంతమంది వ్యక్తులు 2,3 చొప్పున స్థలాలు కాజేసి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రెవెన్యూ శాఖలో కొందరు ఉద్యోగులు దందాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ తహసిల్దార్ సంతకాలు ఫోర్జరీ చేసి పట్టాలు సృష్టించినట్లు సమాచారం. కాలనీలో పలుచోట్ల 200 నుండి 300 గజాల లలో ఇళ్ల నిర్మాణం చేసు కున్నారని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా కాలనీలో ఇప్పటివరకు స్థలాలు పొందిన పేదలు పునాదులు వేసుకోలేని పరిస్థితిలో ఉంటే.. భారీ ఖర్చులతో ఇల్లు నిర్మించుకుంటున్నారా అనే అనుమానాలు కలుగు తున్నాయి.ఆర్థిక ఇబ్బందుల కారణంగా అప్పుడు ఇల్లు కట్టుకొని లబ్ధిదారులు ఆర్థికంగా ఇప్పుడు మెరుగుపడి వారికి కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే సంబంధిత అధికారి తనపై అధికారి ఇల్లు నిర్మించుకోవద్దని చెప్పడం విడ్డూరంగా ఉంది. లబ్ధిదారు నికి కేటాయించిన స్థలం రద్దు అయితే లబ్ధిదారిని లిస్టులో ఉన్న అన్ని స్థలాలు రద్దు కావాలి.సంబంధిత అధికారి లబ్ధిదారునికి కేటాయించిన స్థలం జన్యు అని చెప్పి ఇంటి నిర్మాణం చేపట్టు కోమని చెప్పగా లబ్ధిదారుడు ఇంటి నిర్మాణాన్ని చేపట్టగా కొద్ది గంటల సమయంలోనే సంబంధిత అధికారిపై రాజకీయ ఓతిల్లు తెగ సంబంధిత అధికారి లబ్ధిదారునికి ఇంటి నిర్మాణ ప్రక్రియను ఆపవేయడం చర్చనీయంగా మారింది.లబ్ధిదారునికి కేటాయించిన స్థలంలో ఇల్లు నిర్మించేలా పర్మిషన్లు ఇచ్చి ఫోర్జరీ సంతకాలతో ఉన్న పట్టాలను తొలగించి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకొని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

## విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి




**చురకలు విలేఖరి వీణవంక మార్చి 18 :** వీణవంక మండల పరిధిలోని ఘన్ముక్ల లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మంగళవారం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రిన్సిపాల్ మొయిజ్ బేగ్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీణవంక హెచ్. ఎం శ్రీనివాస్ , వీణవంక ఎస్ఐ తోట తిరుపతి పాల్గొని అనంతరం మాట్లాడారు. విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు అన్ని రంగాలలో చురుకుగా ఉండాలని క్రమశిక్షణతోపాటు మంచి విద్యను అభ్యసించాలని తమకంటు ఒక లక్ష్యం ఏర్పరు చుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలనీ, తమ తల్లి తండ్రులకు, పాఠశాలకు, తమకు సహకరించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ మొయిజ్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని తద్వారా పాఠశాలకు, సమాజానికి ఉత్తమ పౌరులు గా అభివృద్ధి సాధిస్తారని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయాలు ,పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 18 :** ఆర్జీ2 ఏరియాలోని ఎన్సీఓఏ క్లబ్ నందు ఆర్జీ 1,2,3 మరియు ఏఎల్పీ నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ సతీమణి శ్రీమతి మాలతీ సూర్యనారాయణ మరియు డైరెక్టర్ ప్రాజెక్ట్స్ & ప్లానింగ్ మరియు పా కె.వెంకటేశ్వర్లు సతీమణి శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు హాజరైనారు.గౌరవ అతిధులుగా శ్రీమతి వనజా వెంకటయ్య , శ్రీమతి అనిత లలిత్ కుమార్ , శ్రీమతి అలివేణి సుధాకర రావ్ శ్రీమతి లక్ష్మి నాగేశ్వర రావ్ , శ్రీమతి లలితా గుప్తా , శ్రీమతి వాణి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఈ సంధర్భంగా నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల సభ్యులు శ్రీమతి మాలతీ సూర్యనారాయణ ని మరియు శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఎన్నో విజయాలను సాధిస్తున్నారని, సింగరేణి సంస్థలో ఉద్యోగుల బార్యలుగా మన పాత్ర ఎంతో కీలకమైనదని శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు అన్నారు.మహిళలు అన్నీ రంగాలల్లో రాణిస్తు ముందుకు వెళ్లుతున్నారని తల్లిగా, చెల్లిగా, భార్యగా, స్నేహితురాలిగా, కష్టాల సమయంలో ఆత్మీయ నేస్తంగా, ఉద్యోగ, వ్యాపారాలలో తమకు తామే సాటిగా దూసుకుపోతున్న మహిళ యొక్క గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. అటువంటి మహిళల గొప్పతనాన్ని చెప్పుకోవటానికి మహిళా దినోత్సవం ఒక వేదిక అని శ్రీమతి మాలతీ సూర్యనారాయణ అన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమము అతిధుల ప్రసంగాలతో, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన మహిళలచే సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఇంకా ఈ కార్యక్రమములో ఆర్జీ 1,2,3 మరియు ఏఎల్పీ నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పెండింగ్ బిల్లులను మంజూరు చేయండి

**-ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,హుజూరాబాద్, మార్చి, 18 :** రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చీఫ్ సెక్రటరీ శాంత కుమారి లకు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల గజిటెడ్ నాన్ గజిటెడ్ ఉపాధ్యాయులు పెన్షనర్లు మరియు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన డీఏలు జిపిఎఫ్ మెడికల్ బిల్ సలండర్లు లీవ్ పి ఆర్ సి మరియు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లులతోపాటు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు మంజూరి కాలేదు ఇంకా ఎప్పుడు మంజూరు అవుతాయి అని వారు ఎదురుచూస్తున్నారు కనుక మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారు చాలా సంతోషం కానీ ప్రభుత్వ ఉద్యోగులు కూడా మీరు మంజూరు చేసే అనేక సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకుని వెళ్లి పని చేసేవారు అన్ని కార్యాలయాలు వారికి తోచిన సెక్షన్లో కూర్చొని ప్రభుత్వం మంజూరు చేస్తున్న స్కీములకు సంబంధించిన అన్ని పనులు చేసిపెట్టి మన ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగులే అలాంటి ఉద్యోగులకు సంబంధించిన అనేక బిల్లులు ఆర్థిక శాఖలో మంజూరు కాకుండా పెండింగ్ ఉన్నాయి కనుక మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంతా కుమారి క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయడానికి బడ్జెట్లు వెంటనే కేటాయించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చీఫ్ సెక్రటరీ శాంతా కుమారి లకు విజ్ఞప్తి చేస్తూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశము జరిగినప్పుడు మీ ఏమైనా సమస్యలు ఉంటే నేను ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తున్నాను అని చెప్పి కొన్ని నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఆ యొక్క సబ్ కమిటీ మంత్రులు ఇప్పటివరకు ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయలేదు ఇప్పటివరకు ఏ శాఖకు సంబంధించిన ఉద్యోగ సంఘ నాయకులతో సమావేశం కూడా జరపలేదు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులతో కూడా ఒక్క సమావేశం ఇప్పటివరకు జరగలేదు ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రశ్నించారు కనుక అన్ని సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన అనేక రకాల పెండింగ్ బిల్లులను అన్నిటిని వెంటనే మంజూరు చేసి ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పదవి విరమణ చేసిన ఉద్యోగులకు ఆదుకోవాల్సిన బాధ్యత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రులు చీఫ్ సెక్రటరీ శాంత కుమారీలపై ఉందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# బిసిలకు 42 % రిజర్వేషన్లు ఆమోదించడం సాహసోపేతమైన నిర్ణయం

**-రిజర్వేషన్స్ ఆమోదం తెలిపిన అందరికి ధన్యవాదాలు**
**-ఏఎంసీ చైర్మన్ షేక్ సాభేర బేగం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 18 :** బిసిలకు 42% రిజర్వేషన్లు అమోదించడం తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఏఎంసీ చైర్మన్ షేక్ సాభేర బేగం,కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు బందారి బాల్ రెడ్డి,నంది కిషన్, అనవేణి రవి యాదవ్,పందిర్ల శ్రీనివాస్ గౌడ్ లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట పాత బస్టాండులో మంగళవారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్,సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ల పోటోలతో కూడిన ఫ్లెక్సి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు, అనంతరం టాపాసులు పేల్చారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీలో మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడు బిసి రిజర్వేషన్ బిల్లు 42 శాతం ప్రవేశపెట్టగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్గానికి ఆమోదం తెలిపిన అందరికివారు ధన్య వాదాలు తెలిపారు.ఏ ముఖ్యమంత్రి చేయని బీసీలకు రిజర్వేషన్లు సి ఎం రేవంత్‌రెడ్డి చేశారని, ఎప్పుడు తాము ఆయనకు రుణపడి ఉంటామన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.10 ఏళ్ల పరిపాలనలో బిఆర్ఎస్ పార్టీ చేయని బిసి రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారని, అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించినందుకు బీసీలమంతా పండగ చేసుకుంటున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గౌస్ భాయ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామి రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ,మర్రి శ్రీనివాస్ రెడ్డి,వంగ గిరిధర్ రెడ్డి డైరెక్టర్లు రాజేందర్,గణేష్ నాయక్ ,మెండె శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి,శెట్టిపల్లి బాలయ్య, పొన్నాల తిరుపతి రెడ్డి,గంట బుచ్చాగౌడ్, నాయకులు మేగినర్సయ్య,కొత్తపల్లి దేవయ్య, దండు శ్రీనివాస్, పాతూరి భూపాల్ రెడ్డి,ఇమామ్ బాయి, గుర్రపు రాములు, గంట అంజనేయులు గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, చందర్ నాయక్, అనిల్, నాయక్, గుడ్ల శీను, బానోత్ రాజు నాయక్ రమేష్ గౌడ్, ఎల్లాగౌడ్ , బాలు యాదవ్ , మద్దుల శ్రీపాల్ రెడ్డి , సాయిప్రేమ్, శంకర్, నాగరాజు బాలు సుధాకర్ గౌడ్ అంతేర్పుల గోపాల్, శంకర యాదవ్, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజ్ కుమార్ ఇలియాస్ బాబా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజుకు చేరుకున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 18 :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎల్లారెడ్డిపేట్ వీర్నపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమారపు శరవింద్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికీ నాలుగవ రోజు కు చేరుకుంది,అసెంబ్లీలో జరుగుతున్న చర్చ మాదిగ మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి స్థాయిలో వర్గీకరణ జరిపి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానపురం లక్ష్మణ్ మండలప్రధాన కార్యదర్శి బక్కి నర్సయ్య ప్రచార కార్యదర్శి టీ నర్సయ్య పట్టణ అధ్యక్షులు కనకరాజు ఏ తిరుపతి మరియు గ్రామ శాఖ అధ్యక్షు లు ఎస్ బాలరాజు వీర్నపల్లి పట్టణ అధ్యక్షులు పొత్తూరి రాజం ,సీనియర్ నాయకులు మల్యాల ప్రహ్లాద్ ఏ శివ కుమార్ ఏం సంజీవ్ పసుల అజయ్ జి నరేష్ ఏ సామ్యూల్ ఎన్ కుమార్ సోమారపు లక్ష్మణ్ సుధాకర్ జాలపల్లి దేవయ్య అంజయ్య మానాల శేఖర్ పాల్గొన్నారు.

## వీణవంక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా వోరెం శ్రీనివాస్



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 18 :** వీణవంక మండలంలో అన్ని గ్రామాలలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వోరెం శ్రీనివాస్ ను ,ప్రధాన కార్యదర్శిగా రాజేశం ను ఎన్నుకోవడం జరిగింది.శ్రీనివాస్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండి సాహెబ్ హుసేన్, చిన్నాల ఐలయ్య, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునీల్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి రజాక్, ఎండి అజ్జు, మోటం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## పోతిరెడ్డిపల్లి విద్యార్థికి కలెక్టర్ ప్రశంస



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 18 :** అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం (మార్చ్ 20) సందర్భంగా జీవ వైవిధ్యం లో భాగంగా పిచ్చుకల సంరక్షణ కోసం విద్యార్థులకు చిత్రలేఖనం,పిచ్చుక గూడు నిర్మాణం (నెస్ట్ మేకింగ్ )వివిధ అంశాలలో సృజనాత్మక పోటీలు జిల్లా కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పోతిరెడ్డి పల్లి విద్యార్థి దుర్గం ప్రహర్ష తన సైన్స్ ఉపాధ్యాయులు నాత రాజేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నెస్ట్ మేకింగ్ లో విద్యార్థి ప్రతిభను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ నివేదిత విద్యార్థి దుర్గం ప్రహర్ష ను అభినందించారు.

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకే బ్రేకర్లు ఏర్పాటు

**-ఎన్‌పిడిసిఎల్ .ఎస్ ఇ. మాధవరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 18 :** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకే నూతన బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరుగుతోంది అని పెద్దపెల్లి జిల్లా ఎంపీడీసీఎల్ సూపరింటెంట్ ఆఫ్ ఇంజనీర్ మాధవరావు అన్నారు. మంగళవారం బేగంపేట మరియు రత్నాపూర్ వద్ద వ్యవసాయ అవసరాలకు రైతులను దృష్టిలో పెట్టుకొని నూతన బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 11 కెవి వ్యవసాయ అవసరాలకు నూతన ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎటువంటి లో వోల్టేజ్ సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని మాధవరావు అన్నారు. ఎటువంటి విద్యు సమస్య వచ్చిన తమకు గాని తమ సిబ్బందికి గాని తెలియ జేయాలని అన్నారు. కార్యక్రమములో పాల్గొన్న విద్యుత్ శాఖ అధికారులు,పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ ఎస్. ఈ కె. మాధవరావు,మంథని డివిజన్ డీఈ వి.ప్రభాకర్,మరియు మంథని ఏడీఈ ఐ.కనుకయ్య మరియు.బేగంపేట ఏఈ. కె.మహేందర్ రెడ్డి . సబ్-ఇంజనీర్ కె.సతీష్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,లైన్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్,లైనుమాన్లు రమేష్ , శివకుమార్, శ్రీనివాస్,ఏ ఎల్ ఎం లు రాకేష్, రమేష్,అంజి,శ్రీనివాస్,చారి,ఆపరేటర్ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ మహేష్ బి గితే

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 18 :** మంగళవారం రోజున తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ని సందర్శించి స్టేషన్ పరిసరాలు,స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు పరిశీలించి, పెండింగ్ కేసులపై అరా తీసి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నమోదు అయిన కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించ వద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ ,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. నూతనంగా విధుల్లో చేరిన



కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ గారి వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగు పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

## -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 18 :** ఆయిల్ పామ్ సాగు పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సకాలంలో ఆయిల్ పామ్ సాగు వివరాలపై రివ్యూ తీసుకున్నారు. రానున్న 25-26 సంవత్సరంలో మన జిల్లాలో 3500 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ సాగుకోసం



చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలన్నారు. రానున్న 3 మాసాలలో ప్రతి వ్యవసాయ అధికారి తమ మండల గ్రామాల పరిధిలో ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో 50 ఎకరాల్లో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసుకొవాలన్నారు. జిల్లాలో పెద్ద రైతులను ముందుగా గుర్తించి ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ, వారిలో ఉన్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ కు డైవర్ట్ అయ్యేలా చూడాలన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్ కు డీడీ లు కట్టించాలన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ సాగు నీరు అందని రైతులకు గుర్తించి రైతులను ఆయిల్ పామ్ సాగుకు డైవర్ట్ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ,లోహియా కంపెనీ సాంకేతిక సలహాదారులు డాక్టర్ ,రంగనాయకులు టెక్నికల్ అడ్వైజర్ , ఉద్యాన అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## కొత్తపల్లి పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన

# కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 18 :** శిక్షణలో భాగంగా కొత్తపల్లి పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ. మూడునెలల పాటు కొనసాగనున్న ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి. కరీంనగర్ కమీషనరేట్ పరిధి లోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళ వారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు.వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్‌లో పొందుపరచాలన్నారు.పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల



కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు.పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు.రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసు కోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించా లన్నారు.ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ. ప్రోబెషనరీ ఐపీఎస్ వసుంధర ఫౌరెబి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నిందితునికి జైలు శిక్ష, జరిమానా

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18 :** కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో ఆడువాల నాగరాజు అనే వ్యక్తి మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించగా అప్పటి. ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన జిల్లా న్యాయమూర్తి నీలిమమంగళవారం నిందితునికి ఏడు రోజుల జైలుశిక్ష, రూ.15 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## టీజీపీఎస్సీ ఫలితాల్లో ధర్మపురి వాసి ప్రతిభ

**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 17 :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో ధర్మపురి పట్టణానికి చెందిన కోయల్కార్ కావ్య ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చిల్డ్రన్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ గా బాసర జోన్ (జోన్2)లో ఉద్యోగానికి



ఎంపికైంది. కావ్య ప్రస్తుతం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలోని సోషల్ వెల్ఫేర్ హైస్కూల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు.కావ్య ఉద్యోగం కు ఎంపికపై ధర్మపురి పట్టణ వాసులు, కుటుంబ సభ్యులు, అభినందించారు.

## టియు జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా ఈదుల లక్ష్మణ్

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 18 :** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఒడ్డే లింగాపూర్ గ్రామానికి చెందిన ఈదుల లక్ష్మణ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి నియామక పత్రం అందించినట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేకూరేలా



అండగా ఉంటానని నూతనంగా ఎన్నికైన జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఈదుల లక్ష్మణ్ తెలిపారు.తన నియమాకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ప్రపులు రామ్ రెడ్డి, చంద్రన్న, ప్రసాద్ ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భోగి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 18 :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసనసభ ఆమోదించడం, రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు లింగాల అజయ్, నాయకులు కొండూరి రాజేష్,మ్యాకల శ్రీకాంత్, జమల్పురి రాజేందర్, గాజుల శంకర్ గౌడ్, పిట్టల శ్రీనివాస్, అంతడ్పుల జలంధర్, వడ్లకొండ దశరథం, మొగిలి నర్సయ్య, కవ్వం మధు, పాశపు కిషన్ రెడ్డి, రంజిత్, నర్మల్ల సాయికృష్ణ, మంద శ్రీను, కాసారపు శ్రీకాంత్, నరేష్, చిట్యాలపల్లి సాయి, అల్లేశ్వరి గణేష్,ఆదిత్య, సుజిత్,సిరిసిల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం దండం పెట్టి విజ్ఞప్తి

**-కల్వల ప్రాజెక్టు అమలుపై ఆందోళన**
**-హుజురాబాద్ అభివృద్ధికి ?1000 కోట్లు కేటాయించాలి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 18 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో గళమెత్తిన అంశాలు హుజురాబాద్ నియోజకవర్గం లోని చివరి ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందాలని తాను దండం పెట్టి అడుగుతున్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లా డుతూ, కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, అంబాల, శనిగరం, గూనిపర్తి, మాదన్నపేట్, లక్ష్మీపూర్, గోపాల్పూర్, బద్వాన్పల్లి గ్రామాల్లో నీటి సమస్య కారణంగా వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులతో అనేకసార్లు మాట్లాడినప్పటికీ ప్రయోజనం లేక పోయిందని, వెంటనే డిబిఎం 20,21, 22, 23, 24 ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా,జమ్మికుంట మండలంలోని వావిలాల,నగురం,నాగారం, ఇల్లంతకుంట మండలంలోని బూజు నూరు,సీతంపేట,పాతర్లపల్లి, మరువను, పెల్లి భోగం గ్రామాలకు 29 ఎల్ ద్వారా నీటిని అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

**కల్వల ప్రాజెక్టు అమలుపై ఆందోళన**

కల్వల ప్రాజెక్టు ద్వారా వీణవంక మండలంలో 6,000-7,000 ఎకరాల ఆయకట్టు లబ్ధి పొందుతుందని, దీని కోసం డీపీఆర్ సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కాక పోవడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించినా ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హుజురాబాద్ అభివృద్ధికి ?1000 కోట్లు కేటాయించాలి**

స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి ?800 కోట్లు కేటాయించినట్టు గుర్తు చేస్తూ, హుజురాబాద్ నియోజకవర్గానికి కూడా ?1000 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఇది ప్రతి ఎమ్మెల్యే అభిలాషేనని, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు ఈ తరహా నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

**రుణమాఫీపై సవాల్ హుజురాబాద్ నియోజకవర్గంలో 100% రుణమాఫీ**

అమలవుతుందనే తప్పుడు ప్రచారం జరుగుతోందని, నియోజకవర్గంలోని 107 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామానికైనా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగితే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని కౌశిక్ రెడ్డి స్పష్టం

# హుజురాబాద్ వేదికగా మరిన్ని టోర్నమెంట్‌లు జరగాలి

**- ముగిసిన హాకీ టోర్నమెంట్**
**- బహుమతులు ప్రధానం చేసిన ప్రణవ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 18 :** హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న హాకీ టోర్నమెంట్ ముగిసింది.చివరి రోజున జరిగిన మ్యాచ్ లో మెదక్,నిజామాబాద్ జట్లు తలపడగా మెదక్ జట్టు విజేతగా నిలవగా,నిజామాబాద్ జట్టు రన్నరప్ గా నిలిచింది,హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.గెలిచిన విజేతలకు ప్రణవ్ బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ వేదికగా అనేకరకమైన క్రీడా టోర్నమెంట్ లు జరగాలని,రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విద్య,వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, మైదానాలకు సరిపడా నిధులు కేటాయి స్తామని తెలిపారు.హాకీ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ప్రణవ్ అభినందించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 18 :** తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమో దం పొందడం చారిత్రాత్మకమని, దేశం లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టిన వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ఇతర మం త్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడు తూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో ముఖ్యమంత్రి పాత్ర చాలా గొప్పదని, దళిత జాతిలో దేవుడిలాగా నిలిచారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యే లు మద్దతు తెలపడం అభినందనీయ మని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లుగా దళితులు పోరా టం చేస్తున్నారని, ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని పేర్కొన్నారు. కొందరు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాటంలో కీలకం గా వ్యవహరించారని గుర్తు చేశారు. దశాబ్దాలుగా వర్గీకరణ కోసం జరుగు తున్న పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక బిల్లుతో దళితులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రాజేందర్ రావు వ్యాఖ్యానించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, దేశానికి మొదటి దళిత ముఖ్యమంత్రిని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు 1960లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదరం సంజీవయ్యను సీఎంగా నియమించడం దళితుల అభ్యు న్నతికి కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. దళితుల హక్కులను కాపాడేం దుకు,వారి జీవితాలను మెరుగుపరి చేందుకు కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని స్పష్టంచేశారు."మల్లికార్జు న ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా నియమించడమే దళితుల సంక్షేమంపై కాంగ్రెస్ ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో కళ్ళ ముందే కనిపిస్తున్నదని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఢిల్లీలోసుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే మొట్టమొదటగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో దీనికోసం ప్రత్యేక మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని, వన్ మెన్ కమిషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కమిషన్ నివేదిక ప్రకారం, 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి సర్కారు 15% రిజర్వేషన్లు కల్పించిందని పేర్కొన్నారు. వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేం దుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అన్ని వర్గాలు ప్రశంసిస్తున్నాయని వెలిచాల రాజేందర్ రావు ఆనందం వ్యక్తం చేశారు. మాట ఇస్తే కాంగ్రెస్ పార్టీ వెనక్కు తగ్గే పరిస్థితి ఉండదని, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా అహర్నిశలు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-కుక్కకాటుకు గురైన బాలికకు పరామర్శ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 18 :** కుక్క కాటుకు గురై, గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిన్నబోనాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని గొల్టేముక్కల సువర్ణ పై వీధి కుక్క దాడి చేసి గాయపర్చింది. దీంతో విద్యాలయం సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆ విద్యార్థినిని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని జిల్లా కలెక్టర్ మంగళవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై సూపరింటెం డెంట్ లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని సూచించారు. విద్యార్థినికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఆమె తల్లితండ్రులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు.అనంతరం ఆసుపత్రిలోని వార్డులను, బ్లడ్ బ్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేషెంట్లతో మాట్లాడి, వైద్య సేవల తీరుపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో అలసత్వం ప్రదర్శించకుండా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు




**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 18 :** మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గల శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ హుండీ లెక్కింపు చేపట్టారు. వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము రూ. 36200, అమ్మవారి హుండీలు విప్పి లెక్కించగా వచ్చిన ఆదాయము రూ.7942, మిశ్రమ వెండి 20 గ్రాములు వచ్చాయని, మొత్తం ఆదాయం రూ. 44142 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం పర్యవేక్షణ నిమిత్తం ముద్దం విక్రమ్, దేవాలయ కార్యనిర్వహణాధికారి కే.కాంత రెడ్డి, ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ్, పేడివేల్లి నరసయ్య, మేత గంగవ్వ పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌పై కమాన్‌పూర్‌లో ముమ్మర ప్రచారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 18 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎల్ ఆర్ ఎస్ పై గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీవో భాస్కర్ కార్యదర్శి రాజ్ కుమార్ లా ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు.ఒక సైకిల్ కు రెండు వైపులా ఫ్లెక్సీలు కట్టి ఒక మైక్ ఏర్పాటు చేసి గ్రామంలోని పురవీధుల్లో ఎల్ఆర్ఎస్ వివరాలను చెప్పుతూ వాడవాడలా తిరుగుతూ కుమ్మర ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటి స్థల క్రమబద్ధీకరణ (ఎల్ ఆర్ ఎస్) ఈనెల 31 వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకునేచో 25% రాయితీ ఇవ్వడం జరుగుతుందని ప్రచారం నిర్వహించారు. ఈ విషయంపై గ్రామ ప్రత్యేకాధికారి భాస్కర్ గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ లను సంప్రదించాలని పేర్కొన్నారు.